క్లుప్తంగా

రైతులకు అందుబాటులో ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ

డుంబ్రిగుడ: రైతులకు అందుబాటులో ఉండాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల పరిధిలో కోళ్ల పెంపకం, మేకలు, గొర్రెల పెంపకంపై అవగాహన కల్పించి, అధిక ఆర్థికాదాయం పొందేలా సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. సిబ్బంది సుబ్బారావు, త్రినాథరావు, సంజీవ్, అనంతరావు, అప్పారావు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాళ్లు తదితరులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అంజనాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్లు డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు. స్వచ్ఛంద సంస్థ అంజనాస్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. సంస్థ వ్యవస్థాపకుడు బి.నవీన్, వైస్ ప్రిన్సిపాళ్లు కె.పుష్పరాజ్, పి.చలపతిరావు, పట్టాసి చలపతిరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ



లైగండలో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు రామారావు

డుంబ్రిగుడ: మండలంలోని లైగండ పంచాయతీ కేంద్రంలో ఎంపీటీసీ సభ్యుడు బురిడి రామారావు చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. మండల వ్యాప్తంగా కూడా పింఛన్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది విడతల వారీగా పింఛన్ సొమ్ము పెంచుతూ అర్హులందరికీ పింఛన్ అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అయ్యప్ప మండల దీక్ష



శ్రీగౌరీ రైతు సంఘం అయ్యప్ప ఆశ్రమంలో మండల దీక్ష ప్రారంభం

తుమ్మపాల: ఆధ్యాత్మికతకు పేరొందిన గవరపాలెం శ్రీగౌరీ రైతు సంఘం అయ్యప్ప ఆశ్రమంలో బుధవారం అయ్యప్ప మండల దీక్షలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు అంగరంగ వైభవంగా అయ్యప్ప మాల ధారణ భక్తులు వివిధ ఫల దినుసులతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప పాటలతో శరణు ఘోష మోగించారు. ప్రధాన గురుస్వాములు మళ్ల నరసింగరావు, కొణతాల పూర్ణచంద్రరావు పర్యవేక్షణలో కన్నె స్వాములకు పూజా విధానంపై అవగాహన కల్పించారు. 18 మంది గురుస్వాములు పూజలు చేస్తూ, 41 రోజులు దీక్ష చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో స్వాములు కాండ్రేగుల సీతారాంబాబ్జి, పీలా రాముడు, మళ్ల సురేంద్ర, మళ్ల సూరిబాబు, అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమం

- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- గ్రామస్తుల ఘన స్వాగతం



ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



డ్వాక్రా సంఘ సభ్యులకు రుణాల చెక్కును అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

రాజవొమ్మంగి: ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని జడ్డంగిలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రామస్తులు వారికి అడుగడుగునా హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా 300 గడపలను వారు సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జడ్డంగి పంచాయతీలో వివిధ సంక్షేమ పథకాల కోసం రూ.15కోట్లు, అభివృద్ధి పనులకు మరో రూ.3కోట్లు ఖర్చు చేసిందన్నారు. సీఎం జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందుతోందన్నారు. వాల్మీకి కులధ్రువీకరణ పత్రాలు లేక తమ పిల్లల విద్య, ఉద్యోగ, ఉపాధికి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని స్థానిక వాల్మీకినగర్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు వద్ద సమస్యను విన్నవించారు. దీనిపై వారు స్పందించి కులధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించి, తహసీల్దార్ ద్వారా అర్హులను గుర్తిస్తారన్నారు. అయితే గ్రామసభకు ఎక్కువ శాతం వాల్మీకీ కులస్తులు హాజరుకావాలన్నారు. వాల్మీకుల కులధృవీకరణ పత్రాల మంజూరు అంశాన్ని సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. కార్యక్రమాల్లో భాగంగా 320 మంది డ్వాక్రా సంఘాల మహిళలకు మంజూరు చేసిన రూ.2.5 కోట్ల స్త్రీనిధి రుణాల చెక్కును వారు లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, సవిరెల చంద్రుడు, కించు వెంకటలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, సత్యనారాయణ, గణలక్ష్మి, సత్యవతి, భీంరెడ్డి శుభలక్ష్మి, ఆగూరి శుభలక్ష్మి, నాయకులు సింగిరెడ్డి రవి, ఆడపా కామేష్, చీడిపల్లి అప్పారావు, బొడ్డు రాంబాబు, కనిగిరి వీరబాబు, శాంతకుమారి, కుశరాజు, జుర్రా జాన్‌బాబు, అర్జబాబు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, ఏపీఎం ఆదినారాయణ, సీఐ బాజీలాల్, ఎస్ఐ రఘునాథరావు, ఎస్‌హెచ్‌ఓ గోపీ నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రంపచోడవరం: నియోజకవర్గ కేంద్రం రంపచోడవరంలో వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశం బుధవారం నిర్వహించా. పార్టీ మండల కన్వీనర్, సొసైటీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర అధ్యక్షతన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ నుంచి రంపచోడవరం మండల పరిధిలో ఎంపీపీ, జెడ్పీటీసీ మండల నాయకులతోను, సచివాలయం పరిధిలో పంచాయతీ సర్పంచ్ ,వార్డు సభ్యులు, ఎంపీటీసీ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, వలంటీర్లు కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పండా కుమారి, అన్నవరం డైరెక్టర్ కారుకోడి పూజ, నాయకులు రామకృష్ణదొర, కాపారపు రూతూ, పాలోజు కాంతం, ఎంపీటీసీ సభ్యులు ఖాజా వలీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి

ముంచంగిపుట్టు: విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని జర్రెల సర్పంచ్ నాయకం భాగ్యవతి అన్నారు. మండలంలో గల కర్రిముఖిపుట్టు పంచాయతీ వెచ్చంగి పాఠశాలలో బుధవారం జర్రెల పంచాయతీ సర్పంచ్ భాగ్యవతి సందర్శించారు. తన సొంత సొమ్ముతో 45 మంది విద్యార్థులకు పలకలు, బుక్స్, స్టడీ మెటీరియల్ అందజేశారు. సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. సురేష్, అర్జున్, రాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈవో ఔదార్యం

అరకులోయటౌన్: శరభగుడలో నిరుపేద కుటుంబానికి చెందిన అవినాష్‌కు హిమాచల్ ప్రదేశ్, హమీర్‌పూర్ ఎన్ఐటీలో సీటు సంపాదించాడు. ఆర్థిక సాయం కోసం అరకులోయ ఎంఈవో వంతాల త్రినాథరావు అవినాష్ కుటుంబ సభ్యులు విన్నవించారు. దీంతో రవాణా ఖర్చుల నిమిత్తం ఎంఈవో తన వంతు సహాయంగా రూ.10వేల ఆర్థిక సాయమందించారు. ఆయన మాట్లాడుతూ చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రోత్సహించాలన్నారు. ఎంఈవో సేవలకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బోరు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న శామ్యూల్ తదితరులు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటపూర్ణిమ

హుకుంపేట: మండలంలోని దాలిగుమ్మడిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.4లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో గ్రామలభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. పీఆర్ జేఈ సంజీవరావు, సచివాలయ కన్వీనర్లు అనిల్, సూరిబాబు పాల్గొన్నారు. మండలంలోని గూడ గ్రామంలోని సచివాలయ కేంద్రం వద్ద బోరు ఏర్పాటు పనులకు పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామల అభివృద్ధితో పాటు సచివాలయ కేంద్రాల ద్వారా గిరిజనులకు అన్ని పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. పార్టీ సోషల్ మీడియ కో-కన్వీనర్ కొండకించెంగి కోటిబాబు, సచివాలయ కన్వీనర్ అశోక్ కుమార్, సిబ్బంది అంబేడ్కర్, శేఖర్, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

24న కళల ప్రదర్శన పోటీలు



మాట్లాడుతున్న సత్యనారాయణ

రాంబిల్లి : సంస్కృతి, సంప్రదాయాకు ప్రతీకలైన కళల ప్రదర్శన పోటీలను ఈ నెల 24న నిర్వహిస్తున్నట్టు సమరసత ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎన్.సత్యనారాయణ అన్నారు. రాంబిల్లిలో బుధవారం సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పోటీలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు విద్యార్థిని ఎంపిక

పాయకరావుపేట: ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బి.బి.ఎ. తృతీయ సంవత్సరం విద్యార్థిని పైలా హేమలత ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు ఎంపిక కాగా అందులో తమ కళాశాల నుంచి ఒకరు ఉండడం గర్వకారణమన్నారు. ఈ విద్యార్థిని నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు విజయవాడ కె.ఎల్. యూనివర్సిటీలో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటుందని ఆయన తెలిపారు. క్యాంపునకు ఎంపికైన విద్యార్థినిని విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ తదితరులు అభినందించారు.

హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాలి



కన్నవరంలో శ్రీరాముని పాదయాత్రలో పాల్గొన్న భక్తులు

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీలో హైందవసైన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరాముని పాదయాత్రకు గిరిజనుల నుంచి విశేష స్పందన వచ్చిందని సంఘం వ్యవస్థాపకులు పెనుగొండ దుర్గప్రసాద్ బుధవారం అన్నారు.ఆయన ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పంచాయతీ 35 గ్రామాల్లో శ్రీరాముని పాదయాత్రను నిర్వహించారు.ఆయా గ్రామాల్లో భక్తులు ఘనస్వాగతం పలికారని ఆయన తెలిపారు.దీనిలో జిల్లా హైందవ సైన్యం గౌరవ అధ్యక్షులు కంకిపాటి గిరిబాబు, ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి లింగమూర్తి, కునుకూరు గ్రామ అర్చకులు లోతా నారాయణరావు,కన్నవరం అర్చకులు సహదేవ్, కంకిపాటి సాయి కిరణ్, గ్రామ పెద్దలు,ఇతరులు పాల్గొన్నారు

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ

గంగవరం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్నామని తహసీల్దార్ శ్రీమన్నారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమంపై రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ పలు సూచనలు చేశారు. ఓటర్ జాబితా లో తప్పులు సవరణ , పోలింగ్ బూత్ స్థాయిలో జరిగే కార్యక్రమాన్ని ఆయన వివరించారు. బూత్ లెవెల్ అధికారులకు తగిన సహకారం అందించాలని కోరారు. ఎంపీపీ పల్లాల కష్టారెడ్డి వైస్ ఎంపీపీ గంగాదేవి, కో-ఆప్షన్ సభ్యుడు కేఎస్ ప్రభాకర్‌రావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి రఘునాథ్, జనసేన మండల కన్వీనర్ కే సిద్దు టిడిపి నుండి మాజీ ఎంపీపీ తీగల ప్రభ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలల ఉత్సవానికి జెనిత్

కశింకోట: జాతీయ బాలల ఉత్సవానికి అనకాపల్లికి చెందిన బాల నృత్య కళాకారుడు జెనిత్ సంఘవి ఎంపికయ్యాడు. ఈ నెల 17 నుంచి న్యూఢిల్లీలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న ఉత్సవానికి రాష్ట్ర బృందం తరఫున హాజరుకానున్నారు. విశాఖలోని కొరియోగ్రాఫర్ నాగరాజు పట్నాయక్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే చిన్న వయస్సులోనే 8 రాష్ట్రాలకు చెందిన జానపద నృత్యాలను జెనిత్ అవలీలగా ప్రదర్శిస్తాడు.

కార్మికుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న యూనియన్ నాయకుడు నాగేశ్వరరావు

మోతుగూడెం: అప్పర్ సీలేరు బ్రాంచ్ 1104 యూనియన్ అధ్యక్ష ఎన్నికలు బుధవారం అప్పర్ సీలేరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యం.జగదీష్ పాల్గొన్నారు. 1104 యూనియన్ రీజనల్ అధ్యక్షుడు వై.సత్తిబాబు, కార్యదర్శి వేమగిరి కిరణ్ అధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అప్పర్ సీలేరు బ్రాంచ్ 1104 యూనియన్ అధ్యక్షుడిగా ఎస్.నాగేశ్వర రావు, కార్యదర్శిగా శివప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై.నాగరాజు, ట్రెజరీగా పాండు రంగ, జాయింట్ సెక్రటరీగా భీమరాజు ఎన్నికైయ్యారు. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జె.ధారబాబు, జెన్‌కో వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, సభ్యుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు. సీలేరు కాంప్లెక్స్‌లో 1104 యూనియన్ మంచి స్థానంలో ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి సంఘం కృషి చేస్తోందన్నారు.

8 మందికి ఐవోఎల్ శస్త్ర చికిత్సలు



ఆపరేషన్ చేయించుకున్న రోగులతో రవిరామ్ జవహర్

అనకాపల్లిటౌన్: స్థానిక గవరపాలెం రోటరీ కంటి ఆస్పత్రిలో బుధవారం ఉచితంగా 8 మందికి ఐవోఎల్ శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఆస్పత్రి చైర్మన్ రవిరామ్ జవహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఆస్పత్రి ఆవరణలో 33 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 8 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశామన్నారు. ఆపరేషన్ చేయించుకున్న రోగులకు ఐదురోజులు ఆస్పత్రిలో వసతితో పాటు, సరిపడా మందులు, ఆహారం ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యుడు కె.మల్లేశ్వరరావు, వైద్యసహాయకురాలు పి.దేవి, రోగులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములుకు నివాళి



పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది, విద్యార్థులు

అరకులోయటౌన్: మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ మాట్లాడారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో నుంచి విడిపోయి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. వైస్ ప్రిన్స్‌పాళ్లు కె.పుష్పరాజ్, పట్టాసి చలపతిరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వై. విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మరిడిమాంబ జాతర



అనకాపల్లి రూరల్: మండలంలోని పిసినికాడ గ్రామంలో గురువారం గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏటా విజయదశమి తరువాత వచ్చే రెండో గురువారం ఈ గ్రామంలో మరిడిమాంబ అమ్మవారికి జాతర జరపడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా గ్రామ పొలిమేరలో ఉన్న అమ్మవారి ఆలయం నుంచి గ్రామ ముఖద్వారం వరకు భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. జాతరను పురస్కరించుకుని గ్రామానికి పెద్ద సంఖ్యలో బంధు, మిత్రులు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పూర్తి చేశారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వరసిద్ధి వినాయకుని ఆలయంలో విశేష పూజలు



హోమం చేస్తున్న అర్చకులు

రావికమతం: టి.అర్జాపురం బాలవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకం, లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. సంకటహర చతుర్థి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురి దంపతులు పాల్గొన్నారు.